RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**





పద్మక్రాంతి, ఆగస్టు 21(యాచారం):

కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో గ్రామాల్లోని పేద ప్రజలు అందరూ సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే మాల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండలంలోని తాడిపర్తి, కురిమిద్ద గ్రామాల్లో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజ్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, పలువురు అధికారులతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణలో అర్హులందరికీ రేషన్ కార్డులు, పేదోడి సొంతింటి కల, ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని, కోట్లాది రూపాయలతో ప్రతి గ్రామంలోని రోడ్లు అండర్ డ్రైనేజీ తాగునీటి వసతి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తాడిపర్తి లో నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. ఫార్మాసిటీలో భూమి కోల్పోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నర్సింహ్మా, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచులు రాజశేఖర్ రెడ్డి,దూస రమేష్, నాయకులు ముడెడ్ల వెంకట్ రెడ్డి,అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, సామ నిరంజన్, జోసెఫ్, శ్రీకాంత్ గౌడ్ ,ఎంపీడీవో రాధా రాణి, ఎంపీవో శ్రీలత వ్యవసాయ అధికారి రఘునాథ్ పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చరాదు

- బి జె ఎం సి కమిషనర్ బి.శరత్ చంద్ర



పద్మక్రాంతి ఆగస్టు 21 (రాజేంద్రనగర్, ప్రతినిధి):

బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని, చెత్తను తగుల బెట్ట రాదని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్(బిజెఎంసి)కమిషనర్ బి.శరత్ చంద్ర అన్నారు.వివిధ కాలనీలోని ప్రజలకు మరియు హైదర్షకోట్ ప్రభుత్వ పాఠశాలల్లో పాలకవర్గ సభ్యులు(ఓబీ),ఆర్పీలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా శరత్ చంద్ర మాట్లాడుతూ....ఇంట్లో రోజు వారీ చెత్త ను వేరుచేసి మునిసిపల్ ఆటో కి ఇవ్వాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం మరియు పారవేయడం నిషేధించబడిందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను కాల్చడం మరియు పారవేసే వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం తగిన జరిమానా మరియు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా టీఎంసీ ఎస్. శ్రీలత, పాలకవర్గ సభ్యులు,ఆర్ పిలు మరియు ఓబీలు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం ఆందజేత

- పుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



పద్మక్రాంతి, ఆగస్టు 21, (కల్వకుర్తి ప్రతినిధి ):

కల్వకుర్తి మండలం లోని తర్నికల్ గ్రామంలో మాదిగ కులస్తుల నూతన పోచమ్మ గుడి నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంప్ర దించగ వెంటనే స్పందించి గుడి నిర్మాణానికి 15,000 వేల రూపాయలు అందజేయడం జరిగి%శీ%ది. ఈ సందర్భంగా వారు గోలి శ్రీనివాసరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ కోఫ్షన్ మహ్మద్ రుక్మద్దిన్, వర్కాల దేవయ్య.మాజీ ఎంపిటిసి గోరటి శ్రీనివాసులు.సీనియర్ మండలం నాయకులు తాళ్ల సురేష్ గౌడ్. పేరా కృష్ణ.పూడూరు లక్ష్మణ్ గ్రామస్తులు వర్కలా సురేష్ తదితరులు ఉన్నారు.

## పనుల జాతర సమావేశం నిర్వహించిన ఎంపీడీవో...

పద్మక్రాంతి, ఆగస్టు21, (కల్వకుర్తి ప్రతినిధి):



వంగూరు మండల పరిషత్ కార్యాలయంలో. కార్యదర్శులకి ఈజీఎస్ సిబ్బందికి ఎంపీడీఓ బ్రహ్మాచారి గారు సమావేశం నిర్వహించారు. పనుల జాతర కార్యక్రమం నిర్వహణ పై ఆదేశాలు జారీ చేశారు. ఈజీఎస్ పథకం కింద మంజూరు చేయబడిన పనులను భూమి పూజ చేసుకోవడం పూర్తి చేసిన పనులను. ప్రారంభించుకోవడం చేపట్టాలి..అన్ని గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఈజీఎస్ లో ఎక్కువ పనిదినాలు చేసిన వికలాంగ కూలీలను సన్మానించాలి బాగా పనిచేసే పారిశుద్ధ కార్మికులను గుర్తించి సన్మానించాలి ఈజీఎస్ లో చేపట్టబోయే కొత్త పనులకు దరఖాస్తు తీసుకోవాలి అని ఆదేశాలు ఇవ్వడమైనది అలాగే ఇందిరమ్మ ఇళ్లు పథకం పై సమీక్ష చేయడమైనది ఈ కార్యక్రమంలో ఏపీఓ శివశంకర్ గౌడ్.ఎంపీవో రమేష్ నాయక్.హౌసింగ్ డీఈ హరియా నాయక్.ఏఈ సూర్య. %జుజ% కిషన్ పలు గ్రామాలకు కార్యదర్శులు ఉన్నారు.

## పర్వతరోహకుడు జిట్టే కార్తీక్‌కి అభినందనలు తెలిపిన అసిఫాబాద్ ఎమ్మెల్యే.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 21,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండలం, కెలి గ్రామానికి చెందిన యువ పర్వతారోహకుడు జిట్టే కార్తీక్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ని, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హిమాచల్ ప్రదేశ్‌లోని స్పిటీ వ్యాలీలో ఉన్న మౌంట్ కనామో (6,001 మీటర్లు) శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించినందుకు కార్తీక్ ను ఎమ్మెల్యే కోవ లక్ష్మి అభినందించారు.

అనంతరం జిట్టే కార్తీక్‌ను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌంట్ కనామోను అధిరోహించి, అటు భారతదేశానికే కాకుండా, మన జిల్లాకు కూడా పేరు తెచ్చిన జిట్టే కార్తీక్ కు అభినందిస్తున్నాను అని అన్నారు. ఇలాంటి సాహసాలు యువతకు స్ఫూర్తినిసా-యి అని అన్నారు. ఆయన మరిన్ని శిఖరాలను అధిరోహించి, మనందరికీ గర్వకారణంగా నిలవాలని అని అన్నారు. ఆయన భవిష్యత్తు సాహసాలకు నా సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు. మౌంట్ కనామో శిఖరాన్ని అధిరోహించడానికి ఎమ్మెల్యే గ అందించిన ప్రోత్సాహానికి కార్తీక్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముండే సతీస్, లాలా,కొలం శంకర్, మేశ్రం నాగురావ్, పోటు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ పూలాజీ బాబా 101వ జయంతి మహెూత్సవ పోస్టర్ ఆవిష్కరణ.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 21,(పద్మక్రాంతి ప్రతినిధి):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే తో కలిసి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆగస్టు 30న జరగనున్న శ్రీ శ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహెూత్సవ పోస్టర్‌ని ఆవిష్కరించారు.

ఈ జయంతి మహెూత్సవం పట్నాపూర్ గ్రామం, జైనూర్ మండలం లోని శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా సిద్ధమహా యోగ పీఠ ధర్మ సేవ సమితి ప్రాంగణంలో ఘనంగా జరగనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పులజీ బాబా సంస్థాన అధ్యక్షులు శ్రీ ఇంగ్లే కేశవ్ దాదా, ఆంధ్ ఆదివాసి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కూడే కైలాష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు గారులే నారాయణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ముకాడే విష్ణు, అనారపల్లి మాజీ సర్పంచ్, పాట్నాపూర్ పటేల్, గిరే సుదం, శ్రీధర్, వినోద్ ఇతరులు పాల్గొన్నారు.



## కొట్రలో ఘనంగా పోచమ్మ అమ్మ వారి బోనాలు

పద్మక్రాంతి, ఆగస్టు 21, (కల్వకుర్తి ప్రతినిధి ):

వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని శ్రావణమాసంలో పోచమ్మ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ధూప దీప నైవేద్యాలతో పోతురాజుల విన్యాసాలతో శివ సత్తుల ఆటలతో యువకుల కేరింతల మధ్యలో బోనాలు బొడ్రాయి చుట్టూ ఊరేగింపుతో డబ్బు చప్పులతో డోలు వాయిదాల నడుమ శివశక్తుల పూనకాల యువకుల పిల్లల కేరింతలు చూపులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అమ్మ వారు పోచమ్మకు కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి మొక్కులు అప్పచెప్పు తూ కొట్ర గ్రామంలోని పిల్లపాపలతో వర్షాలు బాగా పడి పాడి పంటలు పండి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో బూత్కురి మల్లేష్.కొప్పు బాలరాజ్. పర్వతాలు.మల్లేష్.రవీందర్. రామస్వామి.నిరంజన్ వెంకటయ్య. శ్రీరాములు.శివ. రవీందర్.కృష్ణయ్య.రాములు. కుల పెద్దలు తదితరులు ఉన్నారు.

## 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు యంఆర్ పీలు కృషి చేయాలి

### గండిపేట మండల విద్యాధికారి కె సునీల్ కుమార్

పద్మక్రాంతి ఆగస్టు 21 (రాజేంద్రనగర్, ప్రతినిధి):



నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించేందుకు వయోజన విద్యపై యంఆర్ పీలు కృషి చేయాలని గండిపేట మండల విద్యాధికారి కె. సునీల్ కుమార్ ఆదేశించారు.నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గండిపేట్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల రిసోర్స్ పర్సన్(ఎంఆర్ పీ)లు నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారందరికీ శిక్షణ జరిగింది.గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నవభారత సాక్షరత కార్యక్రమానికి హాజరైన వారందరికీ హైదర్ షాకోట్ జడ్పీహెచ్ఎస్ యందు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి కె.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ..... కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న వయోజన విద్య కార్యక్రమాన్ని పెంపొందించేందుకు గాను గ్రామస్థాయిలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో సాగుతున్న ఈ కార్యక్రమం విజయవంతంకై మండల రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలన్నారు.మండల రిసోర్స్ పర్సన్ లు అందరూ అక్షరాస్యత సాధించే దిశగా పనిచేసి వంద శాతం మెరుగైన ఫలితాలను సాధించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాల సాధనకై పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమం హైదర్ షా కోట్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, నార్సింగి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరిల సమక్షంలో మండల రిసోర్స్ పర్సన్ లు రాఘవేందర్, శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు.

## అడా ప్రాజెక్టు నీటి ప్రవాహంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

- భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దోత్రే వెంకటేష్ కు వినతి.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 21,(పద్మక్రాంతి ప్రతినిధి):

కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం జై త్ పూర్ బోర్ద గ్రామంలో సుమారుగా 10 మంది రైతులకు 30 ఎకరాల పంట నష్టం అడా ప్రాజెక్టు నీటి ప్రవాహం తో జరిగింది. నాలుగు రోజులు ఎడతెరుపు లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తడంతో వాగు ద్వారా పత్తి చేనులోకి నీరు చేరడంతో, పంట మొత్తం నీట మునగడం తో రైతులకి నష్టం వాటిల్లింది. ఆ పంట నష్టానికి సుమారుగా ఎకరాకి 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కమిటీగా, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి పత్రం అందజేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా కలెక్టర్ సహనుకూలంగా స్పందించి, వ్యవసాయ అధికారులను పంపించి నీటలో మునిగిన పంటచేళ్లను పరిశీలించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించేలా ప్రభుత్వానికి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, గెడం టీకానంద్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి గ్రామంలో స్తంభాలకు లైట్లు వేయించిన యువ నాయకులు రాకేష్ రావు




పద్మక్రాంతి, ఆగస్టు 21 (కల్వకుర్తి ప్రతినిధి ):

ఆమనగల్ మండలం శెట్టిపల్లి గ్రామంలో పలు కాలనీలో స్తంభాలకు లైట్లు లేక చాలా ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువ నాయకుడు రాకేష్ రావు తన సొంత ఖర్చులతో గ్రామంలో స్తంభాలకు కొన్ని వార్డుల్లో లైట్లు లేకపోవడంతో రాత్రిపూట జనాలు ఇబ్బంది పడుతున్నారు త-రుణంలో స్తంభాలకు వైరు లైట్లు వేయించారు యువ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న నాకు తెలియపరచండి వెంటనే స్పందించి మీ సమస్యలు తీరుస్తానని అన్నారు అదేవిధంగా గ్రామ అభివృద్ధి నా ధ్యేయం గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో నేను ముందు ఉంటానని స్తంభాలకు లైట్ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు బయటికి రావాలంటే ఇబ్బందిగా ఉంటుంది ఇది చూడలేక ఈరోజు నా సొంత ఖర్చులతో గ్రామంలో లైట్లు వేయించడం జరిగింది ముందు ముందు మరింత గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీను నరేష్ గౌడ్ వినయ్ గ్రామస్తులు ఉన్నారు.

## కిస్మత్ పూర్ లో విషాదం

- మద్యానికి బానిసై మహిళ ఆత్మహత్య

పద్మక్రాంతి ఆగస్టు 21 (రాజేంద్రనగర్, ప్రతినిధి):



మద్యం సేవించడం మంచిది కాదని ఓ భర్త భార్యను మందలించిన పాపానికి భార్య ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ గ్రామంలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కిస్మత్ పూర్ గ్రామంలో శేఖర్,అరుణ దంపతులు నివాసం ఉంటున్నారు. అరుణ స్థానికంగా పూల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంది. ఆమె గత కొంతకాలంగా మధ్యానికి బానిసై విచ్చలవిడిగా మద్యం సేవిస్తుంది. ఈనెల హాలో 20వ తేదీన అరుణను మద్యం సేవించడం మంచిది కాదని భర్త శేఖర్ మందలించారు. దీంతో మనస్థాపన చెందిన ఆమె భర్త లేని సమయంలో మద్యం లో ఎలుకల మందు కలుపుకొని సేవించింది. దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది.

దీంతో స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి చికిత్స చికిత్స నిమిత్తం తరలించగా ఆమె చికిత్స పొందుతూ మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అందుకే ఈరోజు కిస్మత్ పూర్ గ్రామంలో బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉండడంతోనే ఆమె మద్యం అలవాటు పడి మద్యానికి బానిసై చనిపోయిందని స్థానికుల ఆరోపిస్తున్నారు.

